COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ
తేదీ : జూన్ 12, 2017.

ప్రచురణార్థం/ప్రసారార్థం :

## సినారె మృతికి సిపిఐ(ఎం) సంతాపం

ప్రముఖ కవి, సాహితీవేత్త, జ్ఞానపీఠ్ అవార్డ్ గ్రహీత సి.నారాయణ రెడ్డి (సినారె) మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రగాఢ సంతాపాన్ని తెలిపింది. తన సాహిత్యంతో తెలుగు వారికి ఎనలేని సేవ చేసిన సినారె అనేక సందర్భాల్లో లౌకిక, అభ్యుదయ శక్తుల పక్షాన నిలబడి ప్రజలకు స్ఫూర్తినిచ్చారని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి పి. మధు ఒక ప్రకటనలో నివాళులర్పించారు. గేయాలు, పద్యాలు, వచనం, గజల్, సినిమా పాటలు ఒకటేమిటి సాహిత్య రంగంలో అనేక ప్రక్రియల్లో ఆరితేరిన సినారె 1988లో రాసిన విశ్వంభర కవిత్వానికి జ్ఞానపీఠ్ అవార్డు పొందారు. సినిమాలకు దాదాపు 3 వేల పాటలు రాసిన ఆయన 1977లో పద్మ పురస్కారాన్ని, 1978లో కళా ప్రపూర్ణ, 1992లో పద్మ విభూషణ్ అవార్డులు పొందారు. తెలుగు వాఙ్మయానికి ఎనలేని సేవచేసిన సినారె అనేక సందార్భాల్లో అభ్యుదయ శక్తుల పక్షాన నిలిచి వామపక్ష ప్రజాతంత్ర శక్తులకు ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చారు. సోవియట్ యూనియన్ కూలిపోయినప్పుడు అక్కడ లెనిన్ విగ్రహాలను కాళ్లతో తన్నడం వంటి వికృత చేష్టలను చూసి చలించి పోయిన సినారె 'ఎవ్వడురా అన్నది కమ్యూనిజం చచ్చిపోయిందని, ఎవ్వడురా అన్నది...... కమ్యూనిజాన్ని కూల్చడం ఎవడి అబ్బతరం కాదు' అంటూ కవిత రాసి ఉత్తేజపరిచారు. హిందూత్వ మతోన్మాదాన్ని వ్యతిరేకించిన సినారే బాబ్రీ మసీదు కూల్చివేతను ఖండించారు. సినారె మృతితో తెలుగు ప్రజలు ఒక గొప్ప సాహితీ మూర్తిని కోల్పోయారని రాఘవులు, మధు పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ సినారె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి